



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

సోమవారం | 26 మే 2025

పేజీలు 8








# మరో 15యేళ్లు కూటమిదే అధికారం

- కడప జిల్లాలో మహానాడు పండుగ జరగడం తెలుగు తమ్ముళ్ల అదృష్టం
- జగన్ మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో రాజంపేటలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తాం

-మహానాడులో రాజంపేట తెలుగు తమ్ముళ్లు సత్తా చూపాలి

-కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

2లో

మహానాడు పండుగను టిడిపి శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి





## రాజంపేటలో రియల్ దందా...

### -ఇష్టారాజ్యంగా లే ఔట్‌లు -నిద్రావస్థలో అధికారులు,,,

### -అనుమతులు లేకుండానే అమ్మకాలు,,,



**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేటలో రియల్ దందా జోరుగా కొనసాగుతుంది. ఎటువంటి అనుమతులు లేకుండా వెంచర్లు ఇష్టారాజ్యంగా కొనసాగుతూ ఉన్నది.ఒక వెంచర్ ఏర్పాటు చెయ్యాలంటే కావలసిన ఆనుమతులు పొంద కుండానే బడా రియల్టర్లు నాయకుల అండదండలతో రోడ్లు, కరెంట్,నీటి సదుపాయంలు పొందేందుకు అధికారు లకు మచ్చిక చేసుకొని రూపాయి ఉన్న విలువను తమ రియల్ మాయతో లక్షలు చేసేస్తున్నారు. ముఖ్యంగా పెద్ద పెద్ద నగరాలతో పోటీ పడుతున్న రాజంపేటలోని భూముల ధరలు ఉండడం తో రాజంపేట లో ఇతర ప్రాంతాల వ్యాపారులు కూడా తమ రియల్ వ్యాపారం ప్రారంభించారు.అందుకు తమకు అనుకూలం గా ఉండేందుకు అధికారులను తమ గుప్పెట్లో పెట్టుకునేందుకు బాగానే ఖర్చుచేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.ఇందుకు ప్రధాన కారణం రియల్ ఎస్టేట్ వెంచర్ లకు అడ్డగోలుగా కావలసిన గ్రావెల్, మట్టి తోలుతున్న అధికా రులకు ఇది చూడనట్లు వ్యవహరిం చడం పట్ల పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

**కోట్ల రూపాయ వ్యాపారం,,,అధికారుల మౌనానికి అర్థం ఏమిటో?**

రాజంపేట మరియు రాజంపేట పరిసర ప్రాంతాలలో కోట్ల రూపాయల రియల్ దందా కొనసాగు తున్న అధికారులు పట్టించుకోకపోవడం మిగతా 2లో

## యమ స్పీడు

### - అంగడిలోకి దూరిన కారు..

### - మహిళకు తీవ్ర గాయాలు

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** కడప రేణిగుంట జాతీయ రహదారిపై పుల్లంపేట మండలం రామక్కపల్లి గ్రామం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ తీవ్రంగా గాయపడింది. వివరాలకు వెళ్తే తిరుపతి నుండి కడపకు వెళ్తున్న ఇన్నోవా వాహనం పుల్లంపేట మండలం రామక్కపల్లె సమీపంలోకి రాగానే రాంగ్ రూట్లో వచ్చి ఆంజనేయస్వామి గుడి పక్కనే ఉన్న సెంట్రింగ్ షాపులోకి అతివేగంగా ఢీకొనడంతో షాపులో ఉన్న ఫ్రిడ్జ్ మరియు సామాన్లు ధ్వంసం కాగా షాప్‌లోనే ఉన్న సిగమాల లక్ష్మీదేవికి కాలువిరిగి తీవ్రంగా గాయపడింది.కాగా గాయపడ్డ లక్ష్మీదేవిని చికిత్స నిమిత్తం తరలించి కారు డ్రైవర్ని అదుపులోకి తీసుకుని విచారణ మిగతా 2లో



## రాజంపేటలో రియల్ దందా...

**(మొదటి పేజీ తరువాయి)**ఏమిటో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా బోయినపల్లి, కారంపల్లి, రాజంపేట మున్సిపాలిటీ పరిధి తో పాటు రాజంపేట చుట్టుపక్కల ఇష్టారాజ్యంగా వెంచర్ల కొనసాగుతున్నాయి. అయితే కొత్తగా కొనసాగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారాలలో మాత్రం చాలావరకు అనుమతులు లేకుండా అడ్డదిడ్డంగా అన్ని కార్యక్రమాలు చేసుకుంటున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. మరి కొందరికి నాయకుల అండ ఉంటే మరికొందరికి మాత్రం అధికారులు అండ ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. మరి కొందరైతే ఎవరికీ ఎంత ఇచ్చాం ఎవరి అండతో ఇలా చేస్తున్నామని బహిరంగంగానే చెప్తున్నారు. మరి ఇప్పటికైనా అధికారులు రాజంపేట పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారంపై దృష్టి సారించి అనుమతులు లేని వాటిపై చర్యలు తీసుకోవాలని, అలా కాకుండా నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో ప్రజలను నష్టపోయే అవకాశం ఉందని పలువురు తెలియజేస్తున్నారు. నేటి నుండి రాజంపేట చుట్టుపక్కల ఉన్న రియల్ వెంచర్ల దందాపై అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుచున్నారు. మరి చూడాలి అనుమతులు లేకపోయినా అధికారులు నిశ్శబ్దంగా చూస్తుండడానికి కారణమేమిటో. చర్యలు తీసుకుంటారో లేక చేయి తడిపారు కాబట్టి నిశ్శబ్దంగా ఉంటారో..

# సమయపాలన పాటించని ఉపాధి హామీ సిబ్బంది

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేలు ఉపాధి హామీ కార్యాలయ అధికారులు ప్రజలకు అందుబాటులో లేరని విమర్శలు వస్తున్నాయి రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర దిస గా అడుగులు వేస్తూ అనేక విప్లవాత్మక సంస్కారాలు ప్రవేశపెడుతూ ఉన్నప్పటికీ కూడా అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయలేదు అనే విమర్శలు వస్తున్నాయి మంగళవారంసాయంత్రం మూడు గంటల సమయానికే ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీవో ఈసీ మరియు టి ఏ లు కూడా అందుబాటులో లేరు కేవలం ఒక్కరు మాత్రమే అందుబాటులో ఉండడం జరిగింది కంప్యూటర్ ఆపరేటర్లు మాత్రం ఆఫీసులో అందుబాటులో ఉన్నారు ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కలిగిన శాఖ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రజలు పనుల నిమిత్తం ఆ కార్యాలయానికి వస్తూ ఉంటారు కానీ ఇక్కడ సిబ్బంది విధులు పట్ల నిర్లక్ష్యం వారి పాలిట శాపంగా ఇబ్బందిగా తయారవుతుంది క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు పై కూడా విమర్శలు వస్తున్నాయి వేసవికాలంలో పనిజరిగే ప్రాంతాలలో చాలా ప్రదేశాలలో వారికి తగు విధంగా అన్ని రకాల వసతులు కల్పించడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు ముఖ్యంగా ఉపాధి హామీ కూలీలకు వారికి రావలసిన వేతనం ఆలస్యం కావడంతో ప్రజలలో తీవ్రస్థాయిలో అసంతృప్తి ఉంది సోప్ పెట్లు కానీ కాటిల్ షెడ్లు కానీ పూర్తి చేసిన లబ్ధిదారులు రావలసిన రుణం కోసం ఎదురుచూస్తూ ఉన్నారు ఇప్పుడు ప్రస్తుతం విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి ఉపాధి హామీ కూలీలకు రావలసిన వేతనాన్ని తక్షణమే చెల్లించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు అలాగే చిట్వేలి మండలంలో ఉపాధి హామీ సిబ్బంది సమయపాలనపై కూడా ఉన్నత అధికారులు దృష్టి సారించాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు సంబంధిత అధికారిని వివరణ అడగగా తను కార్యాలయపు పనులు నిమిత్తం వెళ్లాన ని తెలియజేయడం జరిగింది.

# గతంలో కట్టిన భవనానికి దిక్కులేదు మళ్లీ నూతన భవనమా

## -అది కూడా ఆదిలోనే నిలిపేశారు

**సంబేపల్లి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయతీ కస్పాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గత తెదేపా ప్రభుత్వంలో రూ ఐదు లక్షలు నిధులతో అంగన్వాడి కేంద్రం మంజూర అయింది అప్పట్లో పనులు దక్కించుకున్న గుత్తేదారు గోడల వరకు పనులు చేసి అలాగే వదిలేశాడు వైకాపా ప్రభుత్వంలో నాడు నేడు కింద రూ 13 లక్షల నిధులతో మళ్ళీ అంగన్వాడి భవనం మంజూర అయింది పాత భవనం అనుకుని పది అడుగుల దూరంలో మళ్లీ కొత్త భవనం నిర్మాణానికి పిల్లర్లు వరకు పనులు చేసి వదిలేసారు ప్రస్తుతం శెట్టిపల్లి 1-2 రెండు కేంద్రాలు అద్దె భవనంలో నడుస్తున్నాయి ప్రభుత్వాలు పక్కా భవనాలు మంజూరు చేస్తున్న అధికారుల అలసత్వం వలన పనులు ముందుకు సాగడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు నూతన భవనం పనులు చేయకుండా పాత భవనానికి పనులు చేపట్టి ఉంటే పనులు పూర్తి చేయమని స్థానికులు చెబుతున్నారు ప్రభుత్వ ధనం దుర్వినియోగం తప్ప పనులను పూర్తి చేసిన దాఖలాలు మాత్రం లేవని చెప్పవచ్చు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిలిచిపోయిన భవన నిర్మాణాలు పనులు పూర్తిచేసి అంగన్వాడి కేంద్రం కు పక్కా భవనాలు అందించాలని పలువురు కోరుతున్నారు.

# భక్తులు కోసం కుటీరం ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కు వినతి పత్రం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం లోని అన్నమయ్య నడిచిన అటవీ ప్రాంతంలో భక్తులు కోసం విలాసవంతమైన కుటీరం ఏర్పాటు చేయాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు స్థానిక తాసిల్దార్ మెహబూబ్ చాంద్ కు వినతి పత్రం అందజేశారు.కొన్ని గత సంవత్సరాలుగా భక్తులు విలాసవంతమైన కుటీరం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని విశ్వహిందూ పరిషత్ సభ్యులు అన్నారు. కుక్కల దొడ్డి అటవీ ప్రాంతంలో 50 సెంట్లు స్థలం కొట్టడానికి కుటీరానికి కేటాయించాలని రైల్వేకోడూరు తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మెహబూబ్ చాంద్ కు విశ్వహిందూ పరిషత్ సభ్యులు, ఆర్ఎస్ఎస్ సభ్యులు వినతిపత్రం ద్వారా కోరారు.ఆమె సానుకూలంగా స్పందించిందని వారు తెలియజేశారు.





## యమ స్పీడు

**(మొదటి పేజీ తరువాయి)**చేస్తున్నట్టు పుల్లంపేట ఎస్ ఐ శివకుమార్ తెలిపారు. కాగా బతుకు తెరువు నిమిత్తం సెంట్రింగ్ సామాన్ పెట్టుకొని జీవిస్తుండగా కారు ఢీకొనడంతో షాపు లోపల సామాన్లన్నీ ధ్వంసము కాగా సుమారు రెండు లక్షల రూపాయలు ఆస్తి నష్టం సంభవించినట్టు తీవ్రంగా గాయపడ్డ లక్ష్మీదేవి కన్నీటి పర్యంతం అయింది.

# మరో 15 యేళ్లు కూటమిదే అధికారం





**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:**

రామన్న 15 సంవత్సరాలు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వమే ఉంటుందని, ప్రతిపక్ష పార్టీలు కనుమరుగు ఆవుతాయని, మన పసుపు పండగ మహానాడును జయప్రదం చేయాలని రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజులు రాజంపేట నియోజకవర్గ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఏ బి చంద్రారెడ్డి కళ్యాణ మండపం నందు జరిగిన రాజంపేట నియోజక వర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన నియోజవర్గ టిడిపి నాయకుల సమావే శంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, అబ్జర్వర్ దుర్గాప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం నుంచి దాదాపు 1000 వాహనాల్లో బస్సులు, కార్లు, ఆటోలు, స్కూటర్లలో మహానాడుకు టిడిపి శ్రేణులను, కార్యకర్తలను, మహిళలను ప్రజలను భారీగా తరలించేందుకు సిద్ధమయ్యామని, రాజంపేట నియోజకవర్గం తరుపున మహానాడుకు భారీ ఎత్తున జన సమీకరణ చేసి తమ సత్తా చాటుతామని, నియోజకవర్గంలోని అన్ని మండల అధ్యక్షులతో పాటు నాయకులు కార్యకర్తలు మహానాడు పండుగలో పాలు పంచుకునేందుకు ప్రతి ఒక్కరిని సిద్ధం చేయాలని ఆయన తెలియజేశారు.

**రాజంపేట అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తాం**

గత వైకాపా పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని పింఛా ప్రాజెక్టు దెబ్బతిన్న విషయం అధికారులు చెప్పిన అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు తెరవలేదు దీనికి కారణం నాటి పాలకులకు సంబంధించిన వాహనాలు నదిలో ఉండటం వాటిని కాపాడుకోవడానికి అన్నమయ్య గేట్లను ఎత్తలేదన్నారు దాంతో పదుల సంఖ్యలో ప్రజలు చనిపోయారు వందలాది మూగజీవాలు వరద నీటిలో కొట్టుకుపోయాయి ఇంత జరిగిన నాటి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్యాలెస్ నుంచి అడుగు బయట పెట్టలేదు కానీ నాడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు బాధితులను ఓదార్చడానికి బురద నీటిలో పర్యటించి బాధితుల కష్టాలు తెలుసుకున్నారు అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం ఆ ప్రాజెక్టు నిర్మాణానికి తయారుచేసిన ప్రాజెక్టు రిపోర్టును పరిశీలించి వరద నీటి అంచనా మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు తెలియజేశారు. రాజంపేట నియోజకవర్గ



అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు వెన్నుదన్నుగా ఉన్న జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో రాజంపేట అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని వారు తెలియజేశారు. కడప జిల్లాలో మహానాడు జరగడం తో ఇక్కడి తెలుగు తమ్ముళ్లకు చాలా గౌరవంగా ఉంటుందని, ఆ గౌరవాన్ని నిలబెట్టుకునేలా ప్రతి కార్యకర్త మహానాడులో పాల్గొనాలని జయప్రదం చేయాలని మాజీ మంత్రివర్యులు చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో రాజంపేట అబ్జర్వర్ దుర్గాప్రసాద్, ఆరు మండలాల టిడిపి అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జులు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగినది.



సూర్య
www.suryaa.com
సోమవారం
26 మే 2025




# సంకల్పానికి సాంకేతిక తోడైతే అద్భుతాలే,,

**- మన్ కీ బాత్ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ**

**రాజంపేట, మేజర్ న్యూస్:** సంకల్పానికి సాంకేతిక తోడైతే ఎలాంటి అద్భుతాలు జరుగు తాయో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం లో ప్రజలకు వివరించారు. ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా ప్రజలు అభివృద్ధి చెందేలా మన్ కి బాత్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చే సూచనలు ఉపయోగపడుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. డిడి దూరదర్శన్ లో మన్ కి బాత్ 122 వ ఎపిసోడ్ ను రాజంపేట లో ఆదివారం ఆయన స్థానికులతో కలిసి ఆయన వీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. వేస్ట్ మేనేజ్మెంట్ గురించి చాలా అద్భుతంగా ప్రధానమంత్రి గారు మాట్లాడారు అలాగే తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాకు చెందిన మహిళలను 'డ్రోన్ దీదీ'లుగా మార్చిన కేంద్ర ప్రభుత్వం.. ఇప్పుడు వారిని ఆత్మనిర్భర్ గా మార్చివేసింది. దాదాపు 50 ఎకరాల భూమిని స్థానిక మహిళలు డ్రోన్ల సహాయంతో పురుగుమందులు కొట్టడం ద్వారా ఆదాయాన్ని ఆర్జించడంతో పాటు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. మోదీ ప్రభుత్వం చేస్తున్న అసలైన మహిళా సాధికారతకు ఇదే నిదర్శనం.. ఇదే సజీవ సాక్ష్యం. ఇంకా నరేంద్ర మోడీ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ వేస్ట్ మేనేజ్మెంట్ జూన్లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి, కే లో ఇండియా క్రీడలు గురించి మాట్లాడటం జరిగింది.

# బాదం పప్పుతో గుండె సమస్యలు దూరం అంటున్న నిపుణులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** ప్రతి ఒక మానవునికి బాదంపప్పుతో ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ బాదంపప్పు లో ప్రోటీన్లు ఫైబర్ విటమిన్ ఇ, పొటాషియం మెగ్నీషియం ఫాస్ఫరస్ వంటి వివిధ రకాల పోషకాలు ఉంటాయని వారు తెలుపుతున్నారు. అంతేకాకుండా వీటిలో ఉండే మెనూ శాచ్ రేటెడ్ ఫ్యాట్స్ గుండె ఆరోగ్యానికి మేలు ఎంతో చేస్తాయని అన్నారు. ఇదే కాకుండా రోజా నిరోధక శక్తి పెంచేందుకు ఎంతో దోహద పడుతుందని , ఎముకలు బలంగా ఉంటాయని, రక్తపోటు తగ్గిస్తుంది అని అన్నారు. మానవుని చర్మం కూడా మృదువుగా తయారవుతుందని అన్నారు.

# కొత్తవి ఓకే పాత నీటి తొట్టెల పరిస్థితి ఆగమ్య గోచరం

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు ఆశయాలు గొప్పగా ఉన్నప్పటికీ అధికారుల పనితీరు పైన తీవ్ర విమర్శలు ఉన్నాయి గ్రామసభలు మొదలుకొని సీసీ రోడ్లతో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్న రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో మొత్తం మీద పాత నీటి తొట్టెల పరిస్థిత అగమ్య గోచరంగాఉంది కొన్ని ప్రాంతాలలో అయితే నీటి తొట్టెలు చెత్త నిల్వ కేంద్రాలుగా ఉపయోగించుకుంటున్నారు ప్రభుత్వ పనుల పైన ఒక కార్యాచరణ లేకపోవడమే కారణమని ప్రజలు చర్చించుకుంటున్నారు ఉపాధి



హామీ అధికారుల వివరణ అడగగా తొట్టెను పూర్తి చేయడమే తమ పని అని తర్వాత పంచాయతీరాజ్ వారు దానిని పర్యవేక్షణ చేసుకోవాలని అంటున్నారు ఏది ఏమైనప్పటికీ పాత నీటి తొట్టెలను కూడా పునరుద్ధరించవలసిందిగా ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు నీటి తొట్టెలు అలా తయారు కావడానికి పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణ పూర్తిగా లోపమా అనే స్థాయిలో ప్రజలు చర్చించుకుంటున్నారు ఏది ఏమైనప్పటికీ అన్ని తొట్టెలను పునరుద్ధరిస్తే మూగజీవాలకు నీటిని అందుబాటులోకి తీసుకురావచ్చు అని ప్రజల అభిప్రాయము.

# చిట్వేలీలో ప్రభుత్వ ఆధార్ సెంటర్ల తీరుపై విమర్శలు

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్లు పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును అప్డేట్ చేయించుకోవాలని ప్రభుత్వం పదేపదే హెచ్చరిస్తూ ఉన్నప్పటికీ ప్రత్యేకంగా క్యాంపులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇస్తున్నప్పటికీ చిట్వేలి మండలంలో అసలు ఆధార్ సెంటర్లో పనిచేయకపోవడం పై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి ప్రభుత్వం నగిరిపాడు పోలేపల్లి చిట్వేలి ఆధార్ సెంటర్లు సచివాలయాలలో మంజూరు చేసిన విషయం తెలిసినదే నగిరిపాడు పోలోపల్లి ఆధార్ సెంటర్లో గత కొన్ని రోజుల నుండి పనిచేయకపోవడంతో కనీసం అధికారులు తిరిగి ఆధార్ సెంటర్ లను పునరుద్ధరించాలని ఆలోచన ఉందో లేదో తెలియదు కానీ ప్రజల కష్టాలు



మాత్రం తీర్చేవారు అధికారులు ఇక్కడ కనబడడం లేదని ఆందోళన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తక్షణమే జిల్లాస్థాయి ఉన్నతాధికారుల స్పందించి ప్రభుత్వ ఆధార్ సెంటర్లు పనితీరు మెరుగుపరిచే విధంగా ఆదేశాలు జారీ చేసి నగిరిపాడు పోలోపల్లి ఆధార్ సెంటర్లో తిరిగి అమలులోకి తీసుకురావాలని ప్రజల్లో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

# ఏపీఎండిసి డిప్యూటీ జనరల్ మేనేజర్ అవినీతిపై విచారణ జరపాలని సిఐటియు డిమాండ్

**రైల్వేకోడూరు/ఓబులవారిపల్లి మేజర్ న్యూస్:** ఏపీ ఎండిసీ డిప్యూటీ మేనేజర్ హెచ్ఆర్డి కళావతి అవినీతిపైన విచారణ జరపాలని ఏపీఎండిసి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, ఓబులవారి పల్లి సిఐటి యు మండల కార్యదర్శి నాగిపోగు పెంచలయ్య డిమాండ్ చేశారు. 2021 అక్టోబర్ నెల నుండి, 2024 ఫిబ్రవరి వరకు, దాదాపు 45 వేల కిలో మీటర్లు, ఏపీఎండిసి, వెహికల్, విజయవాడ నుండి హైదరాబాద్ కి, శు క్రవారం తీసుకెళ్లి, సోమవారం వచ్చేవారు. అప్రూవల్ లేకుండా ఎండి తప్ప ఎవరు వెహికల్




వాడుకునే అర్హత లేదన్నారు. ఈమెకు, ఎవరు అప్రూవల్ ఇచ్చారో చెప్పాలన్నారు. ఏపీఎండిసి నుండిడీజిల్, వాహనము ఏపీఎండిసి డబ్బులు లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేశారని తెలిపారు. ఏపీఎండిసి అవుట్ సోర్స్ కార్మికులు మృతి చెందిన కుటుంబాల కు, ఇన్సూరెన్స్ ఎనిమిది మంది కి ఒక్కొక్కరికి 10 లక్షలు, రాకుండా, బాధ్యతారహితంగా, విధులు నిర్వహించారన్నారు. దీనిపైన సిఐటియు ఫిర్యాదు చేయగా,ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా గారు 12ఆగస్టు 2024న విచారం జరపాలని, ఆదేశించి 10 నెలలైనా ఎందుకు విచారం జరపలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో చేసిన అవినీతి అధికారులను, కూటమి ప్రభుత్వం, ఎందుకు కాపాడుతుందని నిలదీశారు. ఇప్పటికైనా, విచారం జరపాలని, బాధ్యులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 30న రిటైర్మెంట్ ఉన్న కారణంగా, ఆమె అన్ని రకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్, నిలపదలు చేసి, శిక్షించాలని డిమాండ్ చేశారు.

# వైకాపా మేధావుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దండు శేఖర్ రెడ్డి

**- శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు,కార్యకర్తలు**

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : వైఎస్సార్సీపీ మేధావుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణానికి చెందిన దండు శేఖర్ రెడ్డిని నియమిస్తూ పార్టీ అధిష్టానం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా దండు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తనను వైసీపీ మేధావుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మేధావులు విభాగాన్ని పటిష్టం చేసి 2029లో మరోసారి వైసీపీని అధికారంలోకి తీసుకురావడం,జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం



చేశారు. తనకు ఈ పదవిని అప్పగించిన పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డికి,ఇందుకు సహకరించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,స్థానిక వైకాపా నాయకులు,కార్యకర్తలకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణానికి చెందిన షేక్ మస్తాన్ అలీ ఆత్మీయ ఆహ్వానం మేరకు పిపిఆర్ కల్యాణ మండపంలో జరిగిన కుమారుడు ఖాసిఫ్ అలీ, రుక్కియ నిఖాకు మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హాజరై ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా నిస్సార్ అహ్మదుకు పెళ్లికుమారుడి తల్లిదండ్రులు, బంధువులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివాహానికి హాజరైన పలువురు నాయకులతో నిస్సార్ అహమ్మద్ ముచ్చటించారు. నిస్సార్ అహమ్మదుతోపాటు లియాకత్ అలి,కరీముల్లా, షానవాజ్,ఇస్మాయిల్, యూసుఫ్,నజీర్ సాబ్,యూనస్,ఈశ్వర్ నాయక్ నసీర్,హుమాయున్ హాజరయ్యారు.

# కోటి రూపాయల వ్యయం ఫలితం శూన్యం

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రభుత్వ ఆశయాలు ఆలోచనలో ఎంతో ఉన్నతంగా ఉన్నప్పటికీ ఆచరణలోకి వచ్చేటప్పటికి అవి సరైన విధంగా అమలు కాకపోవడంతో ప్రజలకు అందుబాటులోకి రాలేకపోతున్నాయి కోట్ల రూపాయల ఖర్చు చేసి ఎస్ డబ్ల్యు పి సి



కేంద్రాలను నిర్మిస్తే చిట్వేలి మండలంలో అవి పూర్తిగా అందుబాటులోకి రాకపోవడంతో ప్రభుత్వ ఆశయము నీరుగారి పోతున్నది ప్రభుత్వం నుంచి నిధులు వస్తున్నాయో లేదో తెలియదు కానీ మండలంలో అధికారుల పనితీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి గ్రీన్ అంబాసిడర్స్ గా కొంతమంది నియమించుకుని తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా స్వీకరించి అవి చెత్త సేకరణ కేంద్రాల దగ్గరికి తీసుకువెళ్లి ఎరువుగా మార్చి తిరిగి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వాలు ఆలోచన ఎక్కడ లోపం ఉందో తెలియదు కానీ చిట్వేలి మండలంలో మాత్రం ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలు మందు బాబులకు నిలయంగా మారుతున్నాయి రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని 2047 సంవత్సరము నాటికి దేశంలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపాలన్నదే ఆలోచన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం ఇప్పటికైనా జిల్లాస్థాయి ఉన్నత అధికారులు స్పందించి మండలంలో ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లయితే అటు ప్రభుత్వానికి మంచి పేరు రావడంతో పాటు రైతులకు ఉపయోగకారిగా ఉంటుందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రమాదాలకు నిలవుగా అటవీ శాఖ చెక్ పోస్ట్

– తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశం – చెక్ పోస్ట్ ఐతే పెట్టారు...బ్యారికెట్‌లు ఏవి – అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం ప్రమాదాల నిలవుగా ప్రాంతం



**నందలూరు మేజర్ న్యూస్:** కడప రేణిగుంట జాతీయ రహదారిలో గుండ్లూరు దగ్గర ఉన్న రామాపురం వద్ద అటవీ శాఖ వారు వాహనాల తనిఖీల కోసం ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ప్రమాదాల నిలవుగా మారింది. వాహనాలు మల్లుపు తిరిగి వెళ్లేన్నందుకు రహదారిపై బ్యారికెట్లను ఉంచారు, అక్కడ వరకు బాగా నే ఉన్న వచ్చి పోయే వాహనదారులకు అవి కనపడే విధంగా వాటికి రేడియం స్టిక్కర్లు అతికించడం లో విఫలం అవ్వడం జరిగిందని వాహనదారులు అంటున్నారు . జాతీయ రహదారి కావడంతో నిత్యం కొన్ని వందల సంఖ్యలో భారీ వాహనాలు ,చిన్న వాహనాలు, ద్విచక్రదారులు తిరుగుతూ ఉంటారు. ఒక ప్రక్క బ్యారికెట్ బదులుగా ఒక టైరు ను ఏర్పాటు చేశారు దానికి ఎటువంటి లేకపోవడంతో ఈమధ్య కాలంలో చాలామంది ఆ టైర్లు ఢీకొని ప్రమాదం జరిగిన సంఘటనలు ఉన్నాయి. జరిగిన సంఘటనను అక్కడ ఉన్న అటవీశాఖ సిబ్బంది చూసినప్పటికీ దానికి సంబంధించిన చర్యలు తీసుకోకపోవడం వారి ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో తెలుస్తుంది. ఈ మధ్య కాలం లోనే అక్కడ ఏర్పాటు చేసిన టైర్కరు స్థానంలో బ్యారికెట్ ఏర్పాటు చేయాలని అక్కడ సిబ్బందికి తెలిపినప్పటికీ ఫలితం లేదు. బ్యారికెట్ లేనిపక్షంలో ఉన్న టైర్‌కు రేడియం స్టిక్కర్‌ను వేసి వచ్చి పోయే వాహనాలకు ఇబ్బంది లేకుండా చేయమని కోరిన ఇంతవరకు ఆ విషయాన్ని పట్టించున్న దాఖలాలు లేవు. నిత్యం భారీగా వాహనాలు తిరిగి జాతీయ రహదారి భద్రతా చర్యలు తీసుకోవడంలో అతివిశాఖ అధికారులు విఫలం అయ్యారు. గత వారంలో ద్విచక్ర వాహన దారుడు అక్కడ ఉన్న టైర్లు రాత్రివేళ కనపడక దానిని గుద్ది భారీగా దెబ్బలు తగిలి ప్రాణాలు పోయే పరిస్థితి వరకు వచ్చింది, ఇలా ఒకటి కాదు చాలా వరకు వాహనాలలో ప్రయాణాలు చేసే వారికి ఇబ్బందులు కలుగుతున్న అక్కడ ఉన్న అటవి శాఖ సిబ్బంది ఈ విషయాలు తమకు సంబంధం లేదు అన్న రీతి వ్యవహరించడం జరుగు తుంది. జరిగిన విషయం పై స్థాయి అధికారులకు తెలియజేసి ప్రమాదాల నివారణ కు తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుకుంటున్నారు. వేచి చూడాలి అతివి శాఖ అధికారులు స్పందించి రేడియం స్టికర్ ఉన్న బ్యారికెట్ లను ఏర్పాటు చేస్తారో.. లేక ఉన్న టైరు ను అలాగే కొనసాగిస్తారో.. ?

## జనసేన కార్యకర్తల సంక్షేమానికి పవన్ కళ్యాణ్ పెద్దపీట

– జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ కార్యకర్తల సంక్షేమానికి ఉపముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పెద్దపీట వేస్తున్నారని జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు పేర్కొన్నారు.పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి జనసేన క్రియాశీలక సభ్యత్వం కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన సైనికులకు,కార్యకర్తలకు,వీర మహిళలకు,ఒక భరోసా కల్పించే విధంగా పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకోవడం చాలా గర్వకారణ మన్నారు.జనసేన కుటుంబ సభ్యులకు సభ్యత్వంతోపాటు ప్రమాద బీమా,జీవిత బీమాను భారతదేశంలోనే మొట్టమొదటి రాజకీయ పార్టీగా జనసేన నిలిచిందన్నారు.సభ్యత్వం కిట్లను అందజేసినందుకు మదనపల్లి నియోజకవర్గం తరఫున పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలుతెలుపుతున్నామన్నారు.అంతేకాకుండాఉపముఖ్య మంత్రిగా సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తూ రాష్ట్ర అభి వృద్ధిలో పవన్ కళ్యాణ్ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబుతో కలిసి రాష్ట్రాన్ని అన్ని విధాల ముందుకు నడిపిస్తు న్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాయిని జగదీష్,కుమార్,సల్మాన్,శంకర్,పవన్‌కళ్యాణ్,మల్లికార్జున, సురేష్, రామ్మూర్తి, నవీన్,హాసిని, జి.చంద్ర, నవాజ్, సోను, హర్ష, ఉమా, సత్య,సాయి,రాజేష్,లోకేష్,సిద్దిక్, ఫయాజ్,పెద్దఎత్తున జనసైనికులు, వీర మహిళలు,కార్యకర్తలు,జనసేన కుటుంబ సభ్యులు,పాల్గొన్నారు.

### కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ జానపద అకాడమీ చైర్మన్ గొల్లహళ్లి ఆధ్వర్యంలో

## బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలకుంట శ్రీనివాసులుకి ఘన సన్మానం



**కలకడ,మేజర్ న్యూస్ :** భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పి.టి.ఎం శివప్రసాద్ ఉద్యమ పోరాటాలకు ఆకర్షితుడై విద్యార్థి దశ నుంచే శివన్న వెంట నడుస్తూ ప్రజా సమస్యల పట్ల దూకుడుగా ముందుకెళ్లి ప్రజలను చైతన్యపరిచి అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాటం సాగిస్తూ అతి చిన్న వయసులోనే అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నిక కాబడి,అన్నమయ్య జిల్లాలో బహుజన సమస్యలను అధికారుల చేత పరిష్కరించడంలో ముందు వరుసలో ఉన్నటువంటి పాలకుంట శ్రీనివాసులు ఈ మధ్య కాలంలో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా నిన్నటి దినం (24-05-2025) మదనపల్లి రాజ్ భవన్ ఫంక్షన్ హాల్‌లో బాస్ వ్యవ స్థాపకులు పిటిఎం శివప్రసాద్ సమక్షంలో ,బాస్ కుటుంబ సభ్యుల మధ్య కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ జానపద అకాడమీ చైర్మన్ గొల్లహల్లి శివప్రసాద్ నన్ను సన్మానిం చడం చాలా సంతోషించదగ్గ విషయం పాలకుంట శ్రీనివాసులు తెలిపారు. ఈ సన్మానం నాపై మరింత బాధ్యత పెంచిందని బాస్ వ్యవస్థాపకులు పిటిఎంశివప్రసాద్‌ఆలోచనవిధానాన్ని,ఆయనఆశయాలను ముందుకు తీసుకెళ్తూ,బహుజన వర్గాల ప్రజలకి బాస్ సంస్థ దగ్గర అయ్యేందుకు తన వంతు కృషి చేస్తానని పాలకుంట శ్రీనివాసులు తెలిపారు.

## మందు బాబులకు అడ్డాగా మారిన ఆర్టీసీ బస్ స్టాప్



**సంబేపల్లి, మేజర్‌న్యూస్:** కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోని దేవపట్ల వద్ద అధికారులు ప్రయాణికుల సౌకర్యార్థం బస్ స్టాప్ ను ఏర్పాటు చేశారు. అయితే బస్టాప్ ఊరుకు చివరలో ఉండడంతో ప్రయాణికులు అక్కడికి వెళ్లకుండా మార్గమధ్యంలోనే బస్సు లనుఆపి ఎక్కి వెళ్తున్నారు. దీంతో ఈ బస్టాప్ ను మందుబాబులు అడ్డాగా మార్చుకొని మద్యం సేవించి అక్కడే మందు బాటిలను వదిలేసివెళుతున్నారు. సంబంధిత అధికా రులు స్పందించి బస్టాప్ ను వినియోగంలోకి వచ్చేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం మాచిరెడ్డిగారిపల్లె గ్రామం పసుపులేటి వారి పల్లెలో పసుపులేటి శ్రీలత నాగార్జున పుత్రిక యశ్విత కేశఖండన కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని యశ్వితను ఆశీ ర్వదించి విందులో పాల్గొన్నారు.

## ముస్తాబవుతున్న ఎన్టీఆర్ విగ్రహం

దగ్గరుండి పనులు పరిశీలించిన చమర్తి

**రాజంపేట, మేజర్ న్యూస్ :** మహానాడు సందర్భంగా రాజంపేట జాతీయ రహదారిలో గల మహానేత ఎన్టీఆర్ విగ్రహాన్ని సరికొత్తగా ముస్తాబు చేస్తున్నారు. ఆదివారం ఎన్టీఆర్ విగ్రహ ముస్తాబు పనులను రాజంపేట ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడు సందర్భంగా మహానేతకు ఘన నివాళులు అర్పించేందుకు ఎన్టీ రామారావు విగ్రహానికి సరికొత్త హంగులను ఏర్పాటు చేస్తున్నామని, గొప్ప ఆలోచనతో తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసి ఎంతోమంది సామాన్యులకు రాజకీయబిక్ష పెట్టిన మహానేతకు మహానాడు సందర్భంగా ఘన నివాళులు అర్పించ బోతున్నామని ఆయన తెలియజేశారు.



# మహానాడు ఏర్పాట్లపై ఎమ్మెల్యే జహా ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం

- పరిశీలకుడుగా హాజరైన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ - కడప మహానాడు కార్యకర్తలను తరలించే అంశంపై చర్చలు




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యాల యంలో ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమా వేశానికి 27,28,29న కడపలో జరగనున్న మహానాడు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా నియమిం చబడిన పరిశీలకులు,పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజ హాన్ భాషా ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మదనపల్లి నియోజకవర్గంలో ఉన్న మూడు మండలాల మదనపల్లె, నిమ్మనపల్లె,రాముసముద్రం,అధ్యక్షులు,అలాగే మదనపల్లె మునిసిపాలి టీకి చెందిన 35 వార్డుల ఇంచార్జిలు,భూత్ ఇన్చార్జిలు, వార్డ్ క్లస్టర్లు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సభ ప్రారంభంలో పరిశీలకులు భాష్యం ప్రవీణ్ పార్టీ శ్రేణుల ఉత్సాహాన్ని ప్రశంసిం చారు.ఈ సమా వేశం మహానాడును జయప్రదం చేయడానికి చర్చించే వేదిక మాత్రమే కాదు,పార్టీ శక్తిని దేశానికి చాటిచెప్పే గొప్ప అవకాశంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా నాయకులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ మహానాడు విజయం కోసం ప్రతిఒక్క కార్యకర్త పాత్ర ఎంతో ముఖ్య మని వివరించారు.కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి కార్యకర్తకు సమ యానికి సమాచారం చేరాల్సిందిగా సూచించారు. వారిని వేరువేరుగా పిలిపించి,మండలాల వారీగా బాధ్యతలు అప్పగించారు. ఎవరెవరు ఏయే బాధ్యతలు తీసుకోవాలి అనే దానిపై స్పష్టత ఇచ్చారు. ప్రతి మండలంలో నుంచి ఎన్ని బస్సులు వస్తాయో, ఎంతమంది కార్యకర్తలు పాల్గొంటారో ఒక ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు ఉండాలని సూచిం చారు. బస్సుల్లో కార్యకర్తలను సమర్థవంతంగా తరలించే విధానంపై కూడాచర్చజరిగింది.ఉదయంనుంచి సాయంత్రం వరకు కార్యకర్తలకు తాగునీరు,భోజనం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈబాధ్యతలనుఆయావార్డుఇన్చార్జిలు, క్లస్టర్లకు అప్పగిం చారు.పార్టీ గెలుపు కోసం పాటుపడిన ప్రతి ఒక్కరు తమస్థాయిలో కృషి చేయాలని,మహానాడును విజయవంతంగా నిర్వహించాలన్న లక్ష్యంతో అందరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు.సమావేశంలో పలు ప్రాంతాల నుండి వచ్చిననాయ కులు,కార్యకర్తలుతమఅభిప్రాయాలు,సూచనలు వ్యక్తపరి చారు. సమా వేశం చివరిలో పరిశీలకుడు భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణులకు ధన్యవాదాలు తెలి పారు.పార్టీ పటిష్టతకుఇలాంటిసమీక్షలుఎంతగానో అవసరమ న్నారు. మహానాడు ను విజయవంతంగా జరిపే దిశగా అందరూ కలిసి పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు, యువ నాయకుడు జునైద్ అక్బరీ,రాష్ట్ర హజ్‌కమిటీడైరెక్టర్‌పఠాన్ ఖాదర్ ఖాన్,ఆర్.జే. వెంకటేష్, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ నాదెళ్ల విద్యా సాగర్,పచ్చిపాల రామకృష్ణ ఆచారి,నాగూర్ వలి (షో ఆఫ్ శీనా),ఎస్.ఆర్.షంషీర్, యర్రబల్లి వెంకట్రమణారెడ్డి, బొమ్మి శెట్టిపురుషోత్తం,బీదంగురునాథ్‌యాదవ్, తమ్మిశెట్టి రామకృష్ణ ,డైరెక్టర్ నాదెళ్లశివన్న,దేవేంద్ర చిన్ని,సోమ శేఖర్ ,శ్రీరామ సహదేవ నాయుడు, జంగాల వెంకటరమణ,జేసీబీ మధు, టపాస్ బాబా,జీసిబీ వేణు,జీవి నాయుడు,మహిళా నాయకురాలు నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళం



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన 1993-94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వేడుకగా సాగింది. 30 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు, ఆనాటి ఉపాధ్యా యులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని చిరునవ్వులతో పలకరించు కున్నారు ఒకరినొకరు , ఆలింగనాలతో సందడిగా కొనసాగింది కార్యక్రమానికి విచ్చేసిన ఆనాటి ఉపాధ్యాయ బృందాన్ని పూర్వ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు .అమరులైన ఉపాధ్యాయులు లూర్తురెడ్డి, నిర్మల తదితరులతో పాటు మరణించిన విద్యార్థులను గుర్తుకుచేసుకొని వారికి నివాళులర్పించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకట లక్ష్మమ్మ అధ్యక్షత వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అమె అదేస్థానంలో ఉంటూ విద్యార్థుల ఉన్నతిని కోరుకునే ఉపాధ్యాయుడి పట్ల విద్యార్థులకు ఎనలేని గౌరవం ఉంటు ందన్నారు. అంతటి గౌరవాన్ని అందిస్తున్న ఆనాటి విద్యార్థులకు ఆయన ఆశీస్సులు అందించారు. అనంతరం ఉపాధ్యాయులు బాలమ్మ, సాంబశివారెడ్డి, నారాయణరెడ్డి, గోపికృష్ణ, విజయకుమార్, రాజంపేట మేజిస్ట్రేట్ పసుపులేటి శంకర్, వైసీ సుబ్బరాయుడు, భారతి తదితర ఉపాధ్యాయులందరూ మాట్లాడి విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం విద్యాబుద్ధులు చెప్పి తమ ఉన్నతికి సహకరించిన ఉపాధ్యాయులను ఆనాటి విద్యార్థులు ఘనంగా సత్కరించారు. మరువలేని మధురజ్ఞాపకం అంటూ అందరూ కలిసి గ్రూప్ ఫొటో దిగారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డి, నాగరాజు,గణేష్, పెంచలయ్య, సుబ్బారామిరెడ్డి, మురళి రెడ్డి, బాలా త్రిపుర సుందరి, గౌసియా, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను తెరిపించండి మహాప్రభో

పలుమార్లు సంబంధిత అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదు



**సంబేపల్లి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయతీ కొత్తపల్లి బీడీకిలో ఉన్న ప్రాథమిక పాఠశాల 2017లోవిద్యార్థులులేకపోవడంతో అధికా రులు పాఠశాలను మూసివేశారు. ప్రస్తుతం ఊరిలో 11 మంది పిల్లలు ఉన్నారు వీరంతా రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న రెడ్డిమల్లువారిపల్లె పాఠశాలకు వెళ్తున్నారు. పాఠశాలకు వెళ్లే దారిలో దారి పక్కనే పెద్ద చెరువు ఉంది ఈ చెరువు నిండితే విద్యార్థుల ను పాఠశాలకు పంపాలంటే భయమేస్తుం దని విద్యార్థులు తల్లిదండ్రులు పేర్కొం టున్నారు. నిత్యం కూలి పనులు చేసుకుని జీవించే మాకు విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్లి తీసుకురావడమే సరిపోతుంది ఇక కూలి పనులకు ఎప్పుడు వెళ్లాలో అర్థం కావడం లేదు ఊర్లో ఉండే పాఠశాలలో తెరిపిస్తే భయం ఉండదు. ఊర్లో ఇంతమంది పిల్లలు ఉన్నారని పలుమార్లు సంబంధిత విద్యాశాఖ అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని వారు తెలిపారు ఈ సంవత్సరమైనాపాఠశాలనుతెరిపించి ఉపా ధ్యాయుడిని నియమించి విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించాలని వారు కోరుతున్నారు.

# శ్రీరామ్ చినబాబు నివాసానికి విచ్చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్

- ఘనస్వాగతం పలికిన తెలుగు యువత,టిడిపి నాయకులు





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఈనెల 27,28,29 కడపలో జరిగే మహా నాడుకి వెళ్తూ మార్గమధ్యంలో మదనపల్లి పట్టణంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆహ్వానం మేరకు వారి నివాసానికి ఆదివారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వాసంశెట్టి సుభాష్ విచ్చేశారు.ముందుగా తెలుగు యువత నాయకులు,టిడిపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన అల్పాహార విందులోఆయనపాల్గొన్నారు.ఈ సందర్భంగా రాయలసీమ జిల్లాల్లో ఒకటైన కడపలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహా నాడు పండుగకు మదనపల్లి నుండి అధిక సంఖ్యలోటిడిపిశ్రేణులుతరలివచ్చి జయప్ర దం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం శ్రీరామ్ చినబాబు మంత్రిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి యోగేశ్వర్ బాబు (పెదబాబు), పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు,అసెంబ్లీ తెలుగు యువత అధ్యక్షులు అరుణ్ నాదెండ్ల, నాగరాజు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవపట్లలో టమోటా మార్కెట్ యార్డ్ నిర్మించండి

**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని దేవపట్ల పంచాయతీ కస్పాకు సమీపంలో జాతీయ రహదారి పక్కన గతంలో 90 సెంట్లు స్థలం టమోటా మార్కెట్ యార్డ్ కోసం దాతలు ఇచ్చారు అనంతరం అప్పట్లో అప్పటి ఎంపీ సాయి ప్రతాప్ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి లు అట్టహాసంగా శిలాఫలకం ఏర్పాటు చేశారు అయితే నిర్మాణ పనులు మాత్రం ఇంతవరకు జరిగిన దాఖలాలు సంబేపల్లి మండలంలో ఎక్కువమంది రైతులు టమోటా పైనే ఆధారపడి జీవిస్తున్నారు పండించిన పం టను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లి అమ్ము కోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు పేర్కొంటున్నారు ప్రభుత్వాలు మారుతున్న రైతులు సంబంధిత నాయకులకు తెలియ జేస్తున్న మార్కెట్ యార్ కోసం కృషి చేసిన దాఖలాలు లేవని రైతులు చెబుతు న్నారు ప్రభుత్వం స్పందించి దేవపట్లలో టమోటా మార్కెట్ యార్డు నిర్మిస్తే రైతులకు ఉపయోగ కరంగాఉంటుందని చెబుతున్నారు ఇప్ప టికై నాసంబంధితఅధికారులు స్పందించి మార్కె ట్‌యార్డ్‌నిర్మాణంకోసం స్థలం కేటా యిం చిపనులుచేపట్టాలనిరైతులు కోరుతున్నారు.



# చర్మవ్యాధులని గుర్తించే పరికరాన్ని రూపొందిన మిట్స్ విద్యార్థులు



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కలశాల నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం (ఈసీఈ)లో చివరి సంవత్సరం విద్యార్థులు ఎం.సాయికృష్ణ, జి.సుధీర్ పి.తన్వీరుద్దీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ టి.మణివన్నన్ ఆధ్వర్యంలో చర్మవ్యాధులను ముందస్తుగా గుర్తించడం మరియు వర్గీకరించడం లక్ష్యంగా డీప్ లెర్నింగ్-బేస్డ్ టెలిడెర్మటాలజీ వ్యవస్థను విజయవంతంగా అభివృద్ధి చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.చర్మ క్యాన్సర్ మరియు ఇతర చర్మసంబంధ రుగ్మతల కేసులలో ముఖ్యంగా నిపుణుల సంరక్షణకు ప్రాప్యత పరిమితంగా ఉన్న పేద గ్రామీణ ప్రాంతాలలో - ఆందోళనకరమైన పెరుగుదలను గుర్తించి,విద్యార్థి బృందం ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఆధారిత,మల్టీ క్లాస్ చర్మగాయాల వర్గీకరణ వ్యవస్థను ప్రతిపాదించి తయారు చేశారన్నారు.ఈ ప్రాజెక్ట్ కన్వ ల్యూషనల్ న్యూరల్ నెట్‌వర్క్‌లను (సీఎన్ఎన్)లు ప్రభావితం చేస్తుందన్నారు. కన్వల్యూషనల్ న్యూరల్ నెట్ వర్క్‌లు

– అభినందించిన కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి

(సీఎన్ఎన్)లు అనేది చిత్రాలు వీడి యోలు వంటి దృశ్య డేటాను విశ్లేషించడానికి మరియు ప్రాసెస్ చేయ డానికి ప్రధానంగా రూపొందించబడిన ఒక ప్రత్యేక రకమైన లోతైన అభ్యాస నమూనా అని,ఇమేజ్ వర్గీకరణ, వస్తువు గుర్తింపు,ముఖ గుర్తింపు మరియు వైద్య చిత్ర విశ్లేషణ వంటి పనులలో (సి.ఎన్.ఎన్)లు విస్తృతంగా ఉప యోగించబడుతాయన్నారు.వెబ్ లేదా మొబైల్ ఆధారిత టెలిమెడిసిన్‌ఇంటర్‌ఫేస్ ద్వారా సమర్పిం చబడిన చిత్రాల నుండి చర్మగాయాలను వర్గీకరించడానికి అభ్యాస పద్ధతులనుఇందులోపొందుపరిచారనిఆయన అన్నారు. తద్వారా అనేక రకాల చర్మ పరిస్థితులను ఖచ్చితంగా గుర్తించగలదు అని,వాటిలో నిరపాయకర మైనవి, మెలనోమా, బేసల్ సెల్ కార్సినోమా,స్క్వామస్ సెల్ కార్సినోమా, సెబోర్‌హెయిక్ కెరాటోసిస్ లు ఉన్నా యని,ఫ్రేమ్‌వర్క్ ఇమేజ్ ప్రీప్రాసెసింగ్,ఫీచర్ ఎక్స్‌ట్రాక్షన్, వర్గీకరణ, ఫలితాల విజువలైజేషన్ టెలిమెడిసిన్ కనెక్టివిటీ వంటి కీలక భాగాలను ఏకీకృతం చేస్తుందన్నారు.ఇది రిమోట్ డెర్మటోలాజికల్ డయాగ్నస్టిక్స్ కోసం బలమైన మరియు స్కేలబుల్ పరిష్కారంగా మారుతుందన్నారు.ఈ కాంపాక్ట్, పోర్టబుల్‌సిస్టమ్‌చర్మవ్యాధినిపుణులకు ప్రాప్యత పరిమితంగా ఉన్న గ్రామీణ మరియు తక్కువ సేవలందించే ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ అంతరాన్ని తగ్గించడం లక్ష్యంగా డెవలప్ చేశామని విద్యార్థులు తెలిపారు. ఉపయోగించడానికి సులభమైన,ఖర్చు-సమర్థవంతమైన నిజ-సమయ పరిష్కారాన్ని అందించడం ద్వారా పరికరం ప్రారంభ రోగ నిర్ధారణను మెరుగుపరుస్తుం దని,రోగులు ఆరోగ్యసంరక్షణకార్మికులుసకాలంలో చర్య తీసుకోవడానికి ఇది ఉపయోగపడు తుందన్నారు.ఈ ప్రాజెక్ట్ వైద్య నిర్ధారణలో పొందుపరిచిన ఏ.ఐ యొక్క పెరుగుతున్న సామర్థ్యాన్నిహైలైట్ చేయడమే కాకుండా,మిట్స్ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యం మరియు సామాజిక నిబద్ధతను కూడాప్రదర్శిస్తుందన్నారు.విద్యార్థులనుగైడ్‌ను కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్,ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ నాగశ్వేత తదితరులు అభినందనలు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీ యల్లమ్మ తిరుణాల



**పెద్దమండ్యం, మేజర్ న్యూస్ :** పెద్దమండ్యం మండలంలోని కుషావతీ నది తీరాన వెలసిన గ్రామ దేవత లోకజనని లోకమత శ్రీ యల్లమ్మ తిరుణాల శనివారం మరియు ఆదివారం ఘనంగా గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి జ్యోతులు, బాణాలు తీసుకెళ్తూ మహిళలు అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. బలిహరణాలు జరిపారు.చెక్క భజనలు చేస్తూ అనంతరం బాణాసంచా పేలుస్తూ ఉత్సవవిగ్రహం పల్లకి పై అమ్మవారిని పురవీధులలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. తిరుణాలలో భాగంగా గ్రామంలో బంధుమిత్రులతో సందడి వాతావరణం నెలకొంది.

## మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

– గౌరవాధ్యక్షుడిగా తోపు కృష్ణప్ప,అధ్యక్షుడిగా ఎస్.మస్తాన్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ జనరల్ బాడీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు.నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా తోపు కృష్ణప్ప,గౌరవ సలహాదారులుమురళి,సాంబశివఅధ్యక్షుడుఎస్.మస్తాన్,వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు, ఉపాధ్యక్షుడుమిఠాయి శ్రీనివాసులు,ఇంద్రాణి,సాంబశివ నాయక్, పి. నరసింహులు, కార్యదర్శి చలపతి నాయుడు ఆర్గనైజింగ్ కార్యదర్శి దేవా ప్రచార కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి,నర్సింహులు సహాయ కార్యదర్శి, జానకీ,రాధా, కె.కృష్ణప్ప కోశాధికారి చంద్ర,శంకరలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శిలు మస్తాన్,చలపతి నాయుడు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన ఏఐటీయూసీ నాయకులకు,కార్మికులకు అభినందనలు తెలిపారు.కార్మిక సమస్యలపై పోరాటాలు చేపడుతామన్నారు.



## ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పెరటి తోటల పెంపకం





**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం అనంతయ్య గారి పల్లి పంచాయతీలోని అనంతయ్య గారి పల్లి గ్రామ సమైక్య లో వివో ఏ దేవి వారి సొంత ఇంటి పైన పెరటి తోటలో ,పూల మొక్కలను వేయడం జరిగింది. వారి ఇంటి ఆవరణంలో ఖాళీగా ఉన్న ప్లాస్టిక్ బాటిళ్లలో విత్తనాలను మొలకెత్తించడం జరిగింది. బాటిళ్లు ఏ విధంగా తయారు చేసుకున్నారో వారి సంఘంలోని సభ్యులకు వివరించడం జరిగింది. వారు వేసుకున్న కిచెన్ గార్డెన్ మోడల్స్ గురించి మరియు వారు చేసే పద్ధతులను గురించి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పి. .మస్తాన్ మహిళలకు దేవి వేసిన పెరటి తోటను స్ఫూర్తిదాయకంగా వివరించడం జరిగింది. వారి ఇంటి ఆవరణములో కొద్ది పాటి స్థలంలో కిచెన్ కాటన్ మరియు టెర్రస్ గార్డెన్ వేసుకోవడం వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. అదేవిధంగా సంఘంలోని ప్రతి మహిళా కూడా కిచెన్ గార్డెన్ వేసుకోవాలని విత్తనాలను విత్తన శుద్ధి ఏ విధంగా చేసుకోవాలో ఐసిఆర్‌పి బి ప్రభాకర్ ,సునీత దేవి వివరించడం జరిగింది. పకృతి వ్యవసాయ పద్ధతిలో కిచెన్ కాటన్ వేసుకోవడం వలన వారి ఆరోగ్య కరమైన ఆహారం తినవచ్చునని వారితోపాటు వారి పక్క వారికి కూడా ఈ పంటల ఉత్పత్తులను అమ్మడం ద్వారా ఆదాయం పొందవచ్చునని మండల ఇన్చార్జి పి.మస్తాన్ తెలియజేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు వెలుగు సిబ్బంది హాజరు కావడం జరిగింది.

## వెలుగు ప్రత్యేక పాఠశాలలో వరల్డ్ స్కిజోఫ్రీనియా డే



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువు మిట్టనందుగల వెలుగు సంస్థలో ఆదివారం మినిస్ట్రీ అఫ్ సోషల్ జస్టిస్ మరియు నేషనల్ ట్రస్ట్ వారి ఆదేశాల మేరకు వరల్డ్ స్కిజోఫ్రీనియా డేని జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చార్టర్డ్ అకౌంటెంట్ కే.ఎస్.ఎస్ ప్రసాద్,వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మిలు విచ్చేయగా,వెలుగు ప్రిన్సిపాల్ లీనాకుమారి స్వాగతం పలికారు.వెలుగు ప్రిన్సిపాల్ లీనాకుమారి మాట్లాడుతూ వరల్డ్ స్కిజోఫ్రీనియా డేను మే 24వ తేదీన జరుపుకుంటు న్నామునీ,ఈ స్కిజోఫ్రీనియా (మానసిక రుగ్మత) గురించి అవగాహనను కల్పించడం మరియు మానసిక రుగ్మతతో బాధపడేవాళ్ళకళంకాన్నితగ్గించడం ఈరోజు ప్రాధాన్యత అన్నారు.ఈ మానసిక రుగ్మతతో బాధపడేవారు ఎక్కువగా ఒంటరిగా ఉంటూ,తమలో తామే మాట్లాడుకుంటూ,తమకు ఎవరిద్వారా అయినా కీడు సంభవిస్తుం దేమోననే భ్రమ భ్రాంతులతో ఉంటారనీ తెలిపారు.వీరి మెదడులోని న్యూరాన్‌లు దెబ్బతినడం వలన మెదడు హైపర్ సెన్సిటివిటికిలోను అవ్వడం వలన ఈ స్కిజోఫ్రీనియాకు గురికావడం జరుగుతుందనీ, వీరిలో ఇటువంటి లక్షణాలు కనిపించిన వెంటనే వారిని మానసిక ఆరోగ్య నిపుణులతో సంప్రదించినట్లయితే మంచి ఆరోగ్యాన్ని ఇవ్వొచ్చని తెలిపారు.అనంతరం వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మనం మన వెలుగు సంస్థ నందు స్కిజోఫ్రీనియా డేను జరుపుకుంటున్నామనీ,ఈ స్కిజోఫ్రీనియా అనేది ఒక మానసిక రుగ్మత అని,ఒక సమస్య వచ్చినపుడు దానిగురించి ఆలోచించడం వలన దాని ప్రభావం శరీరం మీద పడిఅనారోగ్యానికిగురవుతారనినకారాత్మముకంగా కాకుండా సాకారా త్మకంగా ఆలోచించాలని తెలియ జేశారు.చార్టర్డ్ అకౌంటెంట్ కే.ఎస్.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ స్కిజో ఫ్రీనియా డే గురించి తను మాట్లాడుతూ వృద్ధులందరు ఇక్కడ ఉన్న పిల్లలను మీ మనవళ్లు,మనుమరాళ్ళుగా భావించి వారికీ కథలు చెబుతూ,ఆటలు పాటలతో పిల్లలందరితో కలిసి ఉంటే మీరు సంతోషంగా, ఆరోగ్యాంగాఉంటారనితెలిపారు.ఈకార్యక్రమంలో వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి,నర్స్ గీతాంజలి,వెలుగు సిబ్బంది,పిల్లలు వృద్ధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సంక్షేమాన్ని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం : గుజ్జల ఈశ్వరయ్య

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :**
రైల్వే కోడూరు పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ,సిపిఐ కార్యాల యంలో ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశం లోని 145 కోట్ల ప్రజల ఆత్మగౌరవాన్ని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకువెళ్లి అమెరికా అధ్యక్షుడు కాళ్ళ కింద పెట్టాడని ఆపరేషన్ సింధూరి పేరుతో చేసిన యుద్ధంలో ఎంత మంది టెర్రరిస్టులని భారత దేశంలోకి వచ్చి భారతీ యులనుచంపిన ఆ టెర్రరిస్టులోని ఎంతమందిని చంపారో ఇంతవరకు ప్రకటించకపోవడం చాలా దారుణమని, మరోపక్క దేశంలో అడవిలో ఉన్న సంపదను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసేందుకు మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ చనిపోయిన వారి ముందు ఆనందంతో కేరింతలు కొట్టడం దారుణమని ఇది నరేంద్ర మోడీ అమిత్షాల యొక్క రక్త దాహం కు పరాకాష్టగా ఉందని వెంటనే బూటకపు ఎన్కౌంటర్స్ ఆపి మావో యిస్టులను శాంతి చర్చలకు పిలవాలని అన్నారు.అదే విధంగా కడపలో మహానాడు జరుగుతున్న నేపథ్యంలో నాలుగు సార్లు ఇప్పటికే శంకుస్థాపన చేయబడిన స్టీల్ ప్లాంట్‌ను నిర్మాణం చేపట్టాలని, స్టీల్ ప్లాంట్ కోసం 2007లోవైయస్‌రాజశేఖర్ రెడ్డి లో శంకుస్థాపన చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా 2018లో కూడా శంకుస్థాపన చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చినటు వంటిజగన్మోహన్ రెడ్డి రెండుసార్లు శంకుస్థాపన చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సి ఎం రమేష్ కడప కేంద్రంగా నిరాహార దీక్ష చేపట్టారు. ఇప్పుడు కూడా కేంద్రంలో మీరే ఉన్నారు, రాష్ట్రంలో మీరే ఉన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్ రావడం ద్వారా అక్కడ ఒక 20 లక్షల టన్నులు ఉక్కులు ఉత్పత్తి నిలవలు ఉన్నాయని ప్రత్యక్షంగా 25 వేల మందికి పరోక్షంగా ఒక లక్ష మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పి పెద్ద భారీ ఎత్తున వాగ్దానం చేశారు. ఇంతవరకు వాటి అభివృద్ధికి నోచుకోలేదు. నాలుగు సార్లు శంకుస్థాపన చేసిన రాళ్లు మమల్ని ఎక్కిరిస్తున్నాయి తప్ప అభివృద్ధికి ఒక ఇటుక పెట్టి నిర్మాణాన్ని ప్రారంభించిన పాపాన పోలేదు. వాగ్దానాల్లో కాకుండా కేంద్రంలో మీకు అత్యంత ఆప్తుడు మీరు భుజాలపైన ఎక్కించుకొని ప్రధానమంత్రిగా కూర్చోబెట్టుకున్నటువంటి నరేంద్ర మోడీ మీ వికసిత భారతదేశంలో మీ వికసిత ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి సాధించడంలో భాగంగా ఒకరి డబ్బా ఒకరు కొట్టుకుం టున్న కాబట్టి ఈ నేపథ్యంలో మీ డబ్బా తీసుకొని పోయి ఢిల్లీలో కొట్టి అక్కడినటువంటి నరేంద్ర మోడీ ద్వారా ఇతర నిధులు సంపాదించి ఇక్కడ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి కావాల్సినటువంటి ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తా ఉన్నాం.అదేవిధంగా చంద్రబాబు నాయుడు అధికారం లోకి రావడం కోసం




మేము అధికారంలోకి వస్తే 6 ఫార్ములా ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి అందులో ఒక గొప్ప ఫార్ములా మీరు పెట్టినటువంటి రైతాంగానికి సంబంధించి రైతులకు వ్యవసాయం చేసుకోవడానికి సాగుసాయం కింద 20 వేల రూపాయలు మేము అన్నదాత సుఖీభవ అని చెప్పేసి రైతుకి ఇస్తామని ప్రకటించారు,కానీ ఒక్క రూపాయి కూడా నిధులు ఇచ్చినటువంటి విడుదల చేయలేదు. అమ్మకు వందనం అని చెప్పారు కానీ అమలు కాలేదు, అందరికీ నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ప్రకటించారు. అప్పులు కోటలు దాటుతున్నాయి కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. సంవత్సరానికి నాలుగు లక్షల ఉద్యోగాలు క్రియేట్ చేస్తా ఈ ఐదు సంవత్సరాల 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని గొంతు చించుకొని చెప్పారు. కొత్త పరిశ్రమలు ఏమైనా తెరిపించారా ఏ ఒక్కటి జరగలేదు. ఉద్యోగమా లేదా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కూడా లేనటువంటి పరిస్థితి ఇప్పుడు కళ్ళ ముందు కనిపిస్తుంది. ఆడవాళ్ళందర్నీ మొత్తం రాష్ట్ర మంతా ఇంట్లో ఏం పని లేనట్టు ఈ ఊరు నుంచి ఆ ఊరికి అమరావతి నుండి విశాఖపట్నం మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు కాని పరిస్థితి కళ్ళ ముందు కనిపిస్తుంది. పైగా మీరు చాలా పెద్ద ఎత్తున అప్పటికే జగన్మోహన్ రెడ్డి ఇస్తారో సస్తారో తెలియదు కానీ 29 లక్షల నుంచి 31 లక్షల మందికి ఆయన ఒక సెంటు నుండి ఒకటిన్నర సెంట్లు ఇచ్చి బంగ్లాను కట్టుకోమని ఆయన ఇళ్ల స్థలాన్ని పంచారు. ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి ఇంటి నిర్మాణానికి ఇంతవరకు ప్రకటించారంటే ఏమి లేదు. జూన్ 2 తేది నా రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో కూడా ఆందోళన కార్యక్రమాలు చేయమని ఇల్లు ఇంటి స్థలం వాటి నిర్మాణం కోసం నాలుగు లక్షల రూపాయలు డబ్బులు ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నాలుగు లక్షల కాస్త ఐదు లక్షలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలతో పేద ప్రజలందరిని సమీకరించి ఆందోళనకు పిలిపిచ్చామన్నారు. చంద్రబాబునాయుడుకి జగన్మోహన్ రెడ్డికి ఏంటి తేడా కనబడటం లేదని ల్యాండ్ మాఫియా ఇసుక మాఫియా అదే విధంగా మైనింగ్ మాఫియా విద్యుత్ మాఫియా మీ ప్రభుత్వంలో ఉన్నటు వంటి పెద్దలు మీతో సహా ఈ దోపిడీలో వాటాదారులుగా మారారంటే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కంటికి కనబడు తోంది. టిడిపి ఇన్చార్జి రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామని చాలా గొప్పగా ప్రకటించిన కూటమి ప్రభుత్వం కు అభివృద్ధి అనే ఆలోచన లేదు. పోతూ పోతూ జగన్మోహన్ రెడ్డి పోయే వాడు పోకుండా గుంజన నదికి సంబంధించి సేఫ్టీ వాల్ శంకుస్థాపన చేసి పోయాడు అది నిర్మాణం జరగకపో వడం ద్వారా వర్షాలు పడడం ఆ గుంజల నదికి వరదలు రావడం పట్టణ ప్రాంతంలో మోకాళ్ళ లోతున నీరు ప్రవహించడం ద్వారా ప్రజలు రోగాల భాద పడి చచ్చిపోతారని, క్యాన్సర్ రోగాలు అదేవిధంగా షుగర్ దాంతో పాటు డయాలసిస్ కిడ్నీలు వ్యాధులు బారిన పడుతున్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు యొక్క రక్షణకు ఏ మాత్రం చర్య తీసుకోకుండా విపరీతంగా పర్యావరణ కాలుష్యానికి సంబంధించినటువంటి నియంత్రణ మండలి కళ్ళు మూసుకుని పర్మిషన్లు ప్రకటించుకోవడం పద్ధతుల్లో కొనసాగుతుంది.కడప నుండి చెన్నై సంబంధించినటువంటి నేషనల్ హైవే కి సంబంధించి ప్రజలు కడప నుండి తిరుపతికి కారులో బయలుదేరి 138 స్పీడ్ బ్రేకర్లు కనిపిస్తాయని ఇదెక్కడి నేషనల్ హైవే రా బాబు అనే విధంగా ఉంటుందని పారిశ్రామిక ప్రాంతానికి సంబంధించిన నిర్మాణం ఈ ప్రాజెక్టుకు ఎన్ని సంవత్సరాలు మూడు దశాబ్దాలు దాటిపోయింది పర్యావరణ అధికారులు అనుమతులు ఇవ్వటం లేదని, అటవీశాఖ అధికారుల అనుమతులు ఇవ్వటం లేదని చెప్పే మీరు పాలకవర్గాల అధికారంలోకి వచ్చి మీరు కోడిగుడ్డు పైన ఈకలు పీకుతా ఉన్నారా మీరు దేనికోసం అధికారంలోకి వచ్చారు ఎందుకు వాగ్దానాలు చేస్తున్నారు, చంద్రబాబు నాయుడు ప్రకటిస్తా ఉన్నాడు ఏంటి ఎక్కడి అభివృద్ధి జిల్లాకు రాయలసీమ జిల్లాల్లో జిల్లాకు 150 కోట్లు డబ్బులు కేటాయిస్తే ఒక్కొక్క జిల్లాలో 100 టీఎంసీలు ఇచ్చే ప్రాజెక్టులు ఉన్నప్పటికీ మన చంద్రబాబు నాయుడు 854 అడుగుల నీటిమట్టం నుండి 761 అడుగులు పైకి లేపి నీళ్లు ఇస్తామని చెబు తున్న చంద్రబాబునాయుడు ఈ శతాబ్దంలో అవుతుందా ఈ ప్రాజెక్టులో ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్నారా కాకపోతే మీ పార్టీలో ఉన్నటువంటి కాంట్రాక్టర్లు జేబీలను నింపడం కోసం ఏర్పాటు చేస్తున్నారా. ప్రజల కడుపు కొట్టి రక్తం మాంసాలు కోసం మా ప్రాంతాన్ని ఎండ బెడతారా మిమ్మల్ని చూస్తూ ఊరుకోవాలా మీరు ఎన్ని వేస్తారు మీకు ఒక పద్ధతి అంట లేకుండా పోయింది నిన్నటి వరకు వైసిపి కాంట్రాక్టర్లు పదవులు మీరు మార్చుకుంటారు. తప్ప ప్రజల యొక్క తలరాతలు మార్చడానికి మీ ప్రయత్నం కూడా కొనసాగినటువంటిది కలిపి ప్రజలు ఆలోచన చేయమని ఆలోచన చేసి మీ మెదళ్లకు పదును పెట్టి ఎవడు వచ్చినా కూడా ప్రజాధరాన్ని దోపిడీ చేసే వాడే ఎవడు వచ్చిన ప్రజల భూముల పల్ల కొట్టేవాడే ఎవడు వచ్చిన కలిగే పప్పులు పెట్టి వాళ్ళు ఉన్నటువంటి పంచభక్ష పరమానందం దోపిడీ చేయడానికి కుట్రలు కుతంత్రాలు అమరావతి కేంద్రంగా జరుగుతా ఉన్నాయి. అందుకే మహానాడులో మీరు చేసేటువంటి తీర్మానాల్లో కడప స్టీల్ ప్లాంట్ ఉండాల్సిందే రాజంపేట మదనపల్లిలో మెడికల్ కాలేజ్ అన్నదానికి సంబంధించి మీరు ఏర్పాటు చేయాల్సిందే నిన్న రెండు యూనివర్సిటీలో నుంచి బయటికి వచ్చాయి. మా ప్రాంతంలో తెలుగు యూనివర్సిటీ పెట్టండి 9 కాబట్టి తెలుగు యూనివర్సిటీ ఇక్కడ ఏదో ఒక జిల్లాలో మాకు ఏర్పాటు చేస్తే ఆడి బాగుంటుందని చెప్పి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తా ఉన్నారు.ఇప్పటికే 16 మాసాల కాలంగా వెయ్యి మంది పైచిలుకు గిరిజనులు ఆది వాసులు వనవాసులు అడుగుల్లో నుంచి కాలు చేయించి వారిందనే కల్పించినట్లు వారి పైన అమాయక గిరిజన జనం పైన ముద్ర వేసి మావోయి చని కాల్చి చంపుతున్నారు ప్రభుత్వం చేసినటువంటి హత్యలు తప్ప అది ఎన్కౌంటర్ కాదు అమాయకులు మీరు అడవుల్లోంటి ఖాళీగా ఇచ్చి మీ ఆధాయ మీ అమ్ము కొనుటకు అటవీ సంపదలో కొల్లగొట్టించడానికి కార్పొరేటర్ ప్రయోజనాల కోసం మీరు పాల్పడతారు. అందుకని ఆపరేటర్లు ఆపండి ఆ యుద్ధం అమాయక జనం పైన ఆపండి శాంతి చర్చలకు పిలవండి వార్త చర్చించండి. మీ కాల్ మీ శాంతిని పరిరక్షించాలని చెప్పి భారత కమ్యూనిటీ పార్టీ సిపిఐ డిమాండ్ చేస్తా ఉన్నాం. ఇది కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్ షా 2026 మార్చి నెలకంతా మొత్తం అందరిని పెట్టుకుంటా చంపేస్తాం వేరు వేస్తామని చెప్పి బహిరంగంగా ప్రకటించారు కొట్లాడుతున్నారు ప్రకటించగలరుఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు సహాయ కార్యదర్శి పి మహేష్ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య బి కే యం యు జిల్లా అధ్యక్షులు. పండు గోల మణి నియోజకవర్గ సహాయ కార్యదర్శి టి కృష్ణ చైతన్య ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎం గంగాధర్ ఏపీ ఎండిసి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ పోకూరు మురళి మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

## 28న నిర్వహించే మెగా యోగ కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేయండి

**అధికారులకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశం**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఈనెల 28న నిర్వహించే మెగా యోగ కార్యక్రమానికి అన్ని శాఖలు సమన్వయంతో పటిష్టంగా ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశి ంచారు.ఆదివారం మదనపల్లె పట్టణం బెంగళూరు రోడ్డులోని బీటీ కళాశాల మైదానాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈనెల 28న అక్కడ నిర్వహించనున్న మెగా యోగ కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో వివిధ అంశాలలో చర్చించారు.మైదానంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని,తాత్కాలిక మరుగు దొడ్లుఏర్పాటు చేయాల న్నారు.యోగా చేయడానికి అణువుగామైదానంలో మ్యాట్ ఏర్పాటు చేయాలని, వచ్చినవారందరికీత్రాగునీటి ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు.శిక్షకులు చెప్పే యోగ ఆసనం అం దరికీ వినపడేలా మైక్ ఏర్పాటు చేయాలన్నారు.




ఇందులో పాల్గొనే అంగన్వాడి టీచర్లు, వర్కర్లు, హెల్పర్లు,ఏఎన్ఎంలు,మెడికల్అధికారులు, ఆశా లుక్రమశిక్షణతో సంఘటితంగా కార్యక్రమాన్ని విజ యవంతంచేసేలాఅధికారులుఅవగాహన కల్పించా లన్నారు.ముఖ్యంగాట్రాఫిక్‌క్రమబద్ధీకరణ, చేపట్టా ల్సిన చర్యలపై పోలీసు అధికారులతో చర్చిం చా రు. అనంతరం వివిధ అం శాలలో చర్చించి తగు సూచనలుజారీచేశారు. కార్యక్రమంలో జాయిం ట్ కలెక్టర్‌ఆదర్శ్‌రాజేంద్రన్, సబ్ కలెక్టర్ మేఘ స్వరూ ప్,మున్సిపల్‌కమిషనర్‌ప్రమీల,తాసిల్దార్ ధనుంజ యులు,ఎంపీడీవోతాజ్‌మాస్రూర్, ఐసిడి ఎస్,వైద్య ఆరోగ్యశాఖ,పోలీస్‌అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా దిగువ గిండి గంగమ్మ జాతర..

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :**
తంబళ్లపల్లె మండలం గోపి దిన్నె పంచాయతీ దిగువ గిండి గంగమ్మ జాతర గ్రామ స్తులు భక్తిశ్రద్ధలతో ఆదివారం వైభ వంగా నిర్వహిం చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలం కరణతో పాటు అమ్మ వారికి ప్రత్యేక పుష్పాలం కరణ, అర్చ నలు, అభిషేకాలు , ధూప దీప నైవేద్యాలు, కర్పూర హార తులు సమర్పించారు. పంచా యతీలోని మహిళలు అమ్మవారికి దీలు బాణాలు సమర్పించారు. రాత్రికిచాందిని బండ్ల మెరువణు లు,పలుసాంస్కృతిక కార్యక్రమాలు సోమవారం అమ్మవారి మెరువణి ఉత్సవం జరుగుతుందన్నారు.



# తూకంలో మోసం...మోసపోతున్న ప్రజలు



**వీరబల్లి మేజన్న్యూస్ :** మార్కెట్లలో తూకాల్లో అనేక మోసాలు జరుగు తున్నాయి. వేయింగ్ మిషన్లలోని లొసుగులను తెలుసుకున్న వ్యాపారులు దాదాపు కిలోకు 150 గ్రాముల వరకు తక్కువగా ఇస్తూ వినియోగ దారులను నష్టపరుస్తున్నారు. ఇలా కూరగాయల వ్యాపారుల నుంచి మొదలు కొని పెద్ద సూపర్ మార్కెట్లలో అక్రమాలకు పాల్పడుతున్నారు. అంతేకాక వివిధ వస్తువులను ప్యాకెట్లలో నింపి ఏదో చిన్న స్టిక్కర్ అంటిస్తూ మోసం చేస్తున్నారు. కొన్నీ చోట్ల ఎలాంటి స్టిక్కర్లు వేయకుండా ధర లేకుండానే విక్రయిస్తుండగా, మరికొన్ని చోట్ల షాప్ కు సంబంధించి స్టిక్కర్ వేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు. ప్రజల అవసరాలను వ్యాపారులు అవకాశంగా మార్చుకుని ప్యాకెట్ల రూపంలో వస్తువులను అంటగడుతున్నారు. ఇన్ని జరు గుతున్నా తూనికలు, కొలతల శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవప ోరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఫిర్యాదులు అందినప్పుడు దాడులు చేయడం తప్ప తర్వాత పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. కేసులు నమోదు చేస్తున్నారే అనుమతి లేకుండానే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏదైనా నిత్యావసర వస్తువులు ప్యాకింగ్ చేయాలంటే తప్పనిసరిగా తూనికల కొలతల శాఖ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే కిరానాల్లో పప్పులు, చక్కెర, గోదుమపిండి తదితర వస్తువులను ప్యాకింగ్ చేస్తూ విక్రయిస్తున్నారు. వీటితో పాటు తినుబండారాలైన చిప్స్, మురుకులు, కార, బోంది తదితరవాటిని ప్యాకింగ్లలోనే విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిత్యావసర వస్తువులపై సబంధిత కంపెనీ చిరునామాతో పాటు పూర్తి వివరాలు ఉండాలి. కానీ పలుచోట్ల ఇలాంటివి కన్పించవు. వ్యాపారులు పన్ను తప్పించుకోవడానికి జీరో దందాకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. ప్యాకెట్లపై ఎలాంటి ముద్రణ, తేదీ, కన్జుమర్ నంబరు లేకుండానే కిలో, అరకిలో, పావుకిలో చొప్పున విక్రయిస్తూ జీరో దందాను కొనసాగిస్తున్నారు.

**తూనికల కొలతల అధికారుల పర్యవేక్షణ కరవు : నష్టపోతున్న వినియోగదారులు**

మామూళ్ల మత్తులో అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోప ణలున్నాయి. నెలలో ఒక్కసారైనా తనిఖీలు చేపట్టడంలేదు. దీంతో వ్యాపారులది ఇష్టారాజ్యంగా మారింది. షాపుల్లోని వేయింగ్ మిషన్లలో వ్యత్యాసం రాకుండా నిత్యం తనిఖీలు చేపట్టాలి. కానీ అటు వైపే చూడడం లేదు.

**ధరల్లో సైతం తేడాలు:** నిబంధనల ప్రకారం ఎమ్మార్పీ రేట్లపైనే వస్తువులను విక్రయించాల్సి ఉండగా కొన్ని షాపుల్లో నిబంధనలు పాటించడం లేదన్నా ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మార్పీ కన్నా ఎక్కువ రేట్లకు విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. సినిమా థియేటర్లలో అయితే ఇష్టారాజ్యంగా ధరలు ప్రకటించి విక్రయిస్తున్నారు. కొత్త సినిమా రోజు సినిమా థియేటర్లలో ఒక కూల్డ్రింక్ రూ.25 నుంచి రూ.30 వరకు విక్ర యిస్తారు. ఒకపాప్కార్న్రూ.40కిఅమ్ముతారు రూ.20, వాటర్బాటిల్స్ రూ.25, చిప్స్ రూ.30కి విక్రయిస్తున్నారు. అయినా అధికారులు పట్టిం చుకోవడం లేదు.అంతా కనిక ట్టు.. మోసం కనిపెట్టు ఓవైపు పెట్రోలు కల్తీ మరో వైపు కొలతల్లో తేడా లు.అంతేకాకుండా కనీస సౌక ర్యాలు కల్పించడంలోనిర్లక్ష్యంతోప్రజలుతీవ్రంగా నష్టపోతున్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### ఆనందంతో చిందులేసిన నాటి విద్యార్థులు - ఆనాటి గురువులకు ఘన సన్మానం





**వీరబల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-1991 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరబల్లి నందు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆనాడు వీరికి పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులు, దుగ్గనపల్లి విశ్వనాథరెడ్డి, జయరాం రాజు, మాల్ రెడ్డి రాం రెడ్డి, గంగాదేవి లను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి వీరిని పూలమాలలతో, శాలవాలతో సన్మానించడం జరిగింది. మొదటగా ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు దాదాపు 150 మంది వారి కుటుంబంతో సహా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రస్తుతం చేస్తున్న పనులు, ఏ ఏ స్థానాల్లో ఉన్నారు, అని ఒకరినొకరు క్షేమ సమాచారాన్ని తెలుసుకోవడం జరిగింది. అనంతరం అందరూ తమ పాఠశాలలో అప్పటి పరిస్థితులు నెమరు వేసుకున్నారు. ఒకరిని ఒకరు పేర్లు పెట్టి పిలుసుకున్నారు. ఈ సందర్భంగా అందరూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా వారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అందరూ ఒక్కో రంగంలో ఒక్కొక్కరు స్థిరపడి నేడు మళ్లీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో ఇలా ఇదే పాఠశాలలోకలుసుకోవడంచాలాఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా మహిళల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. చిన్ననాటి పరిచయాలు చిన్ననాటి వారు చేసిన అల్లరి, మాస్టారు చేతిలో దెబ్బలు తిన్న వైనం అన్ని చర్చించుకొని ఆనాటి గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి అవకాశం ఇచ్చిన ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 1990 - 91 విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాలిరెడ్డిగారిపల్లె టిడిపి తొలి మహిళ అధ్యక్షురాలు సరస్వతమ్మ



**తంబళ్లపల్లె, మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె మండలం బాలిరెడ్డిగారిపల్లెలో తొలిసారిగా తెలుగుదేశం పార్టీ మహిళా గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా సరస్వతమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్ధమ్మ తెలిపారు. ఆదివారం తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ, ఎద్దులవారి పల్లి అధ్యక్షుడుగా జే. నారాయణ, ఉపాధ్యక్షుడుగా శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా ఉమాపతి, రేణిమాకుల పల్లి అధ్యక్షుడిగా టీ మధుకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా వాహీదా భాను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మూడు పంచాయతీల నూతన కార్యవర్గం జయచంద్ర రెడ్డి, రెడ్డప్పరెడ్డి, నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ టిడిపి బలోపేతానికి తమ శాయశక్తుల కృషి చేస్తామనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో నాయకులుతరుగుశివారెడ్డి,ఆదిరెడ్డి, శివ రాం, వెంకట్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అప్ప స్వామి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చిన్న రెడ్డి,మాధవరెడ్డి, భాస్కర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, నరసింహులు నాయుడు, రాధా శెట్టి, ధన శేఖర్, నిజాముద్దీన్, రమణ, శివ కుమార్, నాగ సుబ్బారెడ్డి, హేమంత్, దిలీప్, సురేష్, కృష్ణప్ప, శివన్న, మల్లయ్యలు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లు తగిలి ఒకరు మృతి : మరొకరికి తీవ్ర గాయాలు



కలకడ విద్యుత్ షాక్కు గురై మృతి చెందిన మురళి మృతదేహం

**కలకడ, మేజర్ న్యూస్ :** అడవి పందులు చంపడానికి తీసిన విద్యుత్ వైర్లు తగిలి ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని రాతికుంటపల్లి పంచాయతీలో జరిగింది . పోలీసులు గ్రామస్తులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సంబేపల్లి మండలం సోమవారం గ్రామం సమీపంలో కంప చెట్లు కాల్చి బొగ్గులు చేసుకుని జీవనం సాగిస్తున్న ఏకరరి మురళి( 24,) మరియు నారాయణ (38) వీరుఇరువురుశనివారంరాత్రికుందేలువేటకురాతికుంటపల్లి పంచాయతీ ఎగువబట్టువారి పల్లి సమీపంలోని కోమటి వాని చెరువు సమీపానికి వెళ్ళగా గుర్తు తెలియని వ్యక్తులు అడవి పందులను చంపడానికి 11 కె వి విద్యుత్ వైర్లు అమర్చారు. ఇది గమనించని మురళి విద్యుత్ షాక్ కు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. ఇతని వెంట ఉన్న నారాయణ షాక్ గురై తీవ్ర గాయాలు పాలయ్యాడు. గాయపడిన నారాయణ ను 108 ద్వారా పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం తిరుపతి ఆసుపత్రికి రిఫర్ చేశారు. మృతి చెందిన మురళి కడప జిల్లా బ్రహ్మంగారిమఠం రవీంద్ర నగర్ ఎస్టి కాలనీకిచెందినవాడు.గాయపడిననారాయణ నెల్లూరు జిల్లా పామ్రు మండలం గురకాయ పేటకు చెందిన వాడుగా పోలీసులు గుర్తించారు. మృతుని తండ్రి వీరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

## విలేఖరులు కావలెను

**18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.**

**నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.**

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్**

**8897594213, 9515583664**